# వాస్తవం

సోమవారం 11.05.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## ప్రతీ అక్షరం

# అమ్మబడును

తమకు కావాల్సిన అభిప్రాయం లేదా వార్తలు మూకుమ్మడిగా అనేక మీడియాల్లో ఒకే రకంగా వస్తుంటాయి.జనాల మెదళ్లలోకి ఆ రోజంతా అదే అంశాన్ని ఎక్కిస్తుంటాయి.ఏ టీవీ చూసినా..ఏ పత్రిక చూసినా అదే స్క్రిప్ట్..అదే హెడ్డింగులు..అవే అభిప్రాయాలు.

జర్నలిజం ముసుగేసుకుని ఓ పార్టీ కోసమో ఓ నేతకోసమో పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండాల్సిన మీడియాలు పార్టీలకు, నేతలకు కావలిగా ఉండటం సహించరాని విషయం. ఇప్పటికైనా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది.

## భజనకో రేటు..బురద జల్లడానికి మరో రేటు

- మా కలం ..మా ఇష్టం..ఎన్ని వంకర్లయినా తిప్పుతం
- ప్రధాని వచ్చినా..పోక్సో నమోదయిన అనవసరం
- వార్తల్లోకి అభిప్రాయాలను చొప్పించడం ప్రత్యేకం



## రేవంత్ జీ ..వింటున్నారా?

"సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ రాజకీయాలు మాట్లాడనని అన్నారు. నేను కూడా మాట్లాడను. కానీ, రేవంత్‌రెడ్డికి చెబుతున్నా. గతంలో కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌కు ఎన్ని నిధులు ఇచ్చిందో.. అన్ని నిధులు మీకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ, అలా చేస్తే.. ప్రస్తుతం మీకు అందుతున్నది కాస్తా సగం అయిపోతుంది. మీరు ఎక్కడికి చేరుకోవాలని అనుకుంటున్నారో.. అక్కడికి చేరుకోలేరు. అందుకే నాతోనే కలవండి (మేరే సేహీ జుడో)" అంటూ ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.

# నాతో కలవండి

- మన్మోహన్ గుజరాత్‌కు ఇచ్చినట్టు తెలంగాణకు నిధులిచ్చేందుకు సిద్ధం
- అలాగైతే ఇప్పుడొచ్చే నిధుల్లో సగమే వస్తాయి
- ఉమ్మడి ఏపీలో రైల్వేలకు వెయ్యి కోట్లలోపే.. ఇప్పుడిక్కడే 5500 కోట్లు
- రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి : ప్రధాని నరేంద్ర మోదీ
- హెచ్ఐసీసీ వేదికగా రూ.9400 కోట్ల పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోడీ



**హైదరాబాద్, మే 10 :** "సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ రాజకీయాలు మాట్లాడనని అన్నారు. నేను కూడా మాట్లాడను. కానీ, రేవంత్‌రెడ్డికి చెబుత ‍న్నా. గతంలో కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌కు ఎన్ని నిధులు ఇచ్చిందో.. అన్ని నిధులు మీకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ, అలా చేస్తే.. ప్రస్తుతం మీకు అందుతున్నది కాస్తా సగం అయిపోతుంది. మీరు ఎక్కడికి చేరుకో వాలని అనుకుంటున్నారో.. అక్కడికి చేరుకోలేరు. అందుకే నాతోనే కలవండి (మేరే సేహీ జుడో)" అంటూ ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రధాని నవ్వుతూ చేసిన ఈ వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి కూడా ముసిముసిగా నవ్వుకున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో రూ.9,400 కోట్లతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వాటిని దేశానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం సహజమన్నారు. అయితే దేశాభివృద్ధికి రాష్ట్రాల అభివృద్ధి చాలా ముఖ్యమని, రాష్ట్రాలు అభివృద్ధి చెందకుండా దేశం అభివృద్ధి చెందదని అన్నారు. అందుకే రెండింటినీ సమన్వయపరుస్తూ ముందుకు సాగుతామని, దాంతోనే 2047 వికసిత భారత్ కల నెరవేరుతుందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో సైబరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని, అనేక పెద్ద ప్రాజెక్టులు ఇక్కడ పురుడు పోసుకుంటున్నాయని చెప్పారు. 2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్ల కంటే తక్కువగా ఉండేదని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం ఒక్క తెలంగాణ రాష్ట్రానికే సుమారు రూ.5500 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. 'రేవంత్ జీ.. వింటున్నావా!' అంటూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.50 వేల కోట్ల విలువైన రైల్వే పనులు జరుగుతున్నాయని చెప్పారు.

## 'కలవండి'పై అంతటా చర్చ!

ప్రధాని మోదీ హెచ్ఐసీసీలో సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి 'నాతో కలవండి' అంటూ చేసిన వ్యాఖ్య చర్చనీయాంశంగా మారింది. అటు సోషల్ మీడియాలో, ఇటు ముఖాముఖి చర్చల్లోనూ దీనిపైనే చర్చ నడిచింది. మోదీ ఆ మాట ఎందుకు అన్నారోనని, ఆయన అన్నారంటే దాని వెనుక ఏదో అర్థం, ఉద్దేశం ఉండే ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బీజేపీ సభలోనూ మోదీ ప్రసంగం కంటే కూడా 'నాతో కలవండి' అనే మాటపైనే ఎక్కువ మంది ఆసక్తిగా మాట్లాడుకున్నారు. గుజరాత్‌కు ఆనాడు ప్రత్యేకంగా వచ్చిందేమీ లేదని చెప్పడం కోసమే ఆ మాట అన్నారా? లేక నిజంగానే వేరే ఉద్దేశంతో అన్నారా.? లేదంటే సరదాగా అన్నారా.? అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది.

## 13 బంతుల్లోనే ఉర్విల్ పటేల్ హాఫ్ సెంచరీ

లఖ్‌నవూపై సీఎస్కే ఘన విజయం



7లో..

ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ స్టేడియం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 204 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కే. మరో 4 బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

## బెంగళూరు ఉత్కంఠ విజయం

ముగిసిన ముంబై కథ



8లో..

# తమిళనాట నూతన అధ్యాయం

- విజయ్‌తోపాటు 9 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం
- 70 ఏళ్ల తర్వాత కొలువుదీరిన డీఎంకే, అన్నాడీఎంకేయేతర ప్రభుత్వం
- తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్



వివరాలు 2లో

వాస్తవం



# తమిళనాట నూతన అధ్యాయం

## సీఎంగా విజయ్ ప్రమాణం

“నేను ముందుగా హామీ ఇచ్చినట్లుగా ప్రజల సొమ్ములోంచి ఒక్క పైసా కూడా ముట్టుకోను. ఈ రోజునుంచి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాను. డ్రగ్స్ బారి నుంచి యువతరాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. శాంతి భద్రతల్ని పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి భద్రతకు హామీ ఇస్తున్నా.మహిళల భద్రతకు కట్టుబడి ఉన్నా. ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయను. నేను డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు. అది మీ అందరికీ తెలుసు. అవినీతి రాజకీయాల్ని ప్రోత్సహించను.ఏ ఒక్కరూ అవినీతికి పాల్పడకుండా చూస్తా. మనందరం కలిసి బలమైన, గొప్ప తమిళనాడును నిర్మిద్దాం” —విజయ్

- విజయ్‌తోపాటు 9 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం
- 70 ఏళ్ల తర్వాత కొలువుదీరిన డీఎంకే, అన్నాడీఎంకేయేతర ప్రభుత్వం
- తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్
- పారదర్శకమైన,అవినీతి లేని పాలనను అందిస్తా
- మహిళల రక్షణ , సంక్షేమానికి పెద్దపీట
- రాజకీయ వారసత్వంతో రాలేదు.. మీలో ఒకడిగా, మీ ఇంటి బిడ్డగా ఇక్కడికి చేరుకున్నా
- ప్రజల సొమ్ము ఒక్క పైసా కూడా ముట్టుకోను..

- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతా
- మనందరం కలిసి బలమైన, గొప్ప తమిళనాడును నిర్మిద్దాం



**చెన్నై:** తమిళనాడు ముఖ్యమంత్రిగా తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్‌తో సీఎంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. దీంతో విజయ్ సీఎం అవుతారా, లేదా? అనే ఉత్కంఠకు తెరపడినట్లు అయ్యింది. విజయ్‌తోపాటు 9 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.మంత్రులుగా ఎన్.ఆనంద్, ఆదావ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజమోహన, డా. టీకే ప్రభు, ఎస్.కీర్తన ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో తమిళనాట 70 ఏళ్ల తర్వాత కొలువుదీరిన డీఎంకే, అన్నాడీఎంకేయేతర ప్రభుత్వంగా టీవీకే నిలిచింది. ఈ కార్యక్రమానికి టీవీకే, విజయ్ అభిమానులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, నటి త్రిష సహా పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. మరోవైపు ఈనెల 13వ తేదీ లోగా అసెంబ్లీ సాక్షిగా విజయ్ బల నిరూపణ చేసుకోవాల్సి ఉంది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ సహకారంతో విజయ్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. తమ అభిమాన నటుడు సీఎం కావడంతో విజయ్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.తమిళనాడు ఎన్నికల్లో మట్నొత్తం 234 స్థానాలకు గానూ విజయ్ టీవీకే పార్టీ 108 గెలుచుకుంది. రెండు స్థానాల్లో విజయ్ పోటీ చేయడంతో 107 సీట్లు గెలుచుకున్నట్లు అయ్యింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 118 సీట్లు అవసరం. తగినన్ని సీట్లు లేకపోవడంతో పలుమార్లు గవర్నర్‌ను కలిసినా ఫలితం లేకుండా పోయింది.



చివరికి కాంగ్రెస్-5 సీట్లు, సీపీఐ-2, సీపీఎం-2, వీసీకే-2, ఐయూఎంఎల్-2 సీట్ల మద్దతుతో విజయ్ నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.

### తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ప్రముఖ నటుడు, ‘తమిళగ వెట్రి కళగం’ పార్టీ అధినేత సి. జోసెఫ్ విజయ్ నేడు తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన అట్టహాసమైన వేడుకలో విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. గవర్నర్ ఆయనతో ప్రమాణం చేయించారు. దశాబ్దాలుగా సాగుతున్న డీఎంకే , ఏఐఏడీఎంకే ఆధిపత్యానికి తెరదించుతూ విజయ్ నేతృత్వంలోని ఎఖ పార్టీ అనూహ్య విజయాన్ని అందుకుంది. తన పార్టీకి వచ్చిన సీట్లతో పాటు విసికె, ఐయుఎంఎల్ వంటి పార్టీల మద్దతుతో మేజిక్ ఫిగర్ 118 దాటి, 120 మంది ఎమ్మెల్యేల బలంతో ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ప్రమాణ స్వీకారం అనంతరం తమిళనాడు సెక్రటేరియట్ భవనంకి చేరుకున్న విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు.

మరోవైపు ప్రమాణ స్వీకారం తర్వాత విజయ్ తమిళనాడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పారదర్శకమైన మరియు అవినీతి లేని పాలనను అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహిళల రక్షణ మరియు సంక్షేమానికి తన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. అలాగే నేను రాజకీయ వారసత్వంతో రాలేదు, మీలో ఒకడిగా, మీ ఇంటి బిడ్డగా ఇక్కడికి చేరుకున్నాను అంటూ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం, శశికళ మరియు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ తన సన్నిహితుడు బుస్సీ ఆనంద్‌కు కేబినెట్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ విజయంతో తమిళనాడు రాజకీయాల్లో దళపతి యుగం మొదలైందని ఆయన అభిమానులు పండుగ చేసుకుంటున్నారు.

### ప్రజల సొమ్ము ఒక్క పైసా కూడా ముట్టుకోను.. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు: సీఎం విజయ్

ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చినట్లుగా తాను ప్రజలు సొమ్ము ఒక్క పైసా కూడా ముట్టుకోబోనని హామీ ఇచ్చారు తమిళనాడు నూతన సీఎం విజయ్. ఆదివారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయ్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా తన పాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయబోనని వెల్లడించారు.“నేను ముందుగా హామీ ఇచ్చినట్లుగా ప్రజల సొమ్ములోంచి ఒక్క పైసా కూడా ముట్టుకోను. ఈ రోజునుంచి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాను. డ్రగ్స్ బారి నుంచి యువతరాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. శాంతి భద్రతల్ని పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరి భద్రతకు హామీ ఇస్తున్నా. ముఖ్యంగా మహిళల భద్రతకు కట్టుబడి ఉన్నా. ఈ విషయంలో కొందరు స్నేహితులు, శతృవులు నన్ను ఇబ్బంది పెట్టొచ్చు. కానీ, ఎనిమిది కోట్ల మంది ప్రజలు నావాళ్లే. తమిళనాడు ప్రజలకు హామీ ఇస్తున్నా.. ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయను. నేను డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు. అది మీ అందరికీ తెలుసు. అవినీతి రాజకీయాల్ని ప్రోత్సహించను.ఏ ఒక్కరూ అవినీతికి పాల్పడకుండా చూస్తా. మనందరం కలిసి బలమైన, గొప్ప తమిళనాడును నిర్మిద్దాం” అంటూ విజయ్ ప్రసంగించారు. రాష్ట్ర పరిపాలన విభాగం, ఆర్థిక పరిస్థితిని సమీక్షించి త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని విజయ్ వెల్లడించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజకీయంగా తాను ఎవరినైనా కలవాలి అనుకుంటే రహస్యంగా నాలుగు గోడల మధ్య కలవబోనని, ఏం చెసినా బహిరంగంగా, పారదర్శకంగా చేస్తానని హామీ ఇచ్చారు.

### ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేసిన సీఎం విజయ్

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జోసెఫ్ విజయ్ ఉచిత విద్యుత్ విద్యుత్ పైతన తొలి సంతకం చేశారు. గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై సంతకం చేశారు. అలాగే మహిళా భద్రత కోసం ప్రత్యేక దళం, డ్రగ్స్ నియంత్రణ ఫైళ్లపై కూడా ఆయన సంతకాలు చేశారు. మహిళా భద్రత కోసం షీ టీం తరహాలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో టీవీకే పార్టీ ఇచ్చిన ప్రధాన హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ సి. జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం 10 గంటలకు చెన్నైలోని



నెహ్రూ ఇండోర్ స్టేడియంలో గవర్నర్ అర్లేకర్ వారితో ప్రమాణం చేయించాడు.

### తిరుచ్చి తూర్పు అసెంబ్లీ స్థానానికి రాజీనామా

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ స్థానాన్ని వదులుకున్నారు. పెరంబూర్ అసెంబ్లీ స్థానాన్ని ఆయన అట్టిపెట్టుకున్నారు. దాంతో తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ స్థానానికి ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించారు. టీవీకే చీఫ్ విజయ్ తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్ రెండు స్థానాల నుంచి పోటీచేశారు. మే 4న వెలువడిన ఫలితాల్లో ఆయన రెండు స్థానాల్లోనూ విజయం సాధించారు.అయితే ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఒక అభ్యర్థి ఒకేసారి రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయవచ్చు. ఒకవేళ ఆ రెండు సీట్లలోనూ గెలిస్తే ఒక దానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్ రెండు స్థానాల నుంచి గెలిచిన విజయ్ .. ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.









## బీసీలను పట్టించుకోని
# మోడీ రాజీనామా చేయాలి

**ధర్నా చేపట్టిన అఖిలపక్ష, జేఏసీ నాయకులు**

**వాస్తవం : హుస్నాబాద్ :**

హైదరాబాదులో బీసీ సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ బీసీ నాయకుడు వి.హను మంతరావుకు మద్దతు తెలుపుతూ ఆదివారం హుస్నాబాద్ పట్టణం లోని అక్కన్నపేట చౌరస్తాలో పార్టీల కతీతంగా బీసీలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడంతో గంట వరకు వాహ నాలు ఎక్కడికక్కడ స్తంభించాయి. హైదరాబాదులో జరిగే బహిరంగ సభలో ప్రధానమంత్రి మోడీకి చిత్తశుద్ధి ఉంటే మండల కమిషన్ నివేదిక, రోహిణి కమిషన్ నివేదిక ప్రకారం 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని,బహిరంగ సభలో మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీల ఉప కోట ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణ నలో, కులగణనలో బీసీ కులాల ప్రస్తావన ఎందుకు లేదని, ఇది బీసీల పట్ల జరుగుతున్న కుట్ర అని అఖిలపక్ష పార్టీ నాయకులు ఆందో ళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ విభాగంలో ఈ దేశానికి కాపలా కాస్తున్న వారు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారే 90 శాతం మంది ఉంటారని, ఈ దేశంలో ఉన్న రాజకీయ నాయకులకు ఉద్యోగ వర్గాలకు ప్రజానీకానికి కాపాలా కాస్తున్న బీసీల సమస్యల పట్ల ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి



లేదని తేలిపోయిందన్నారు. ప్రస్తు తం ఉన్న మోడీ ప్రభుత్వం చేసిన రూ.400 లక్షల కోట్ల అప్పు చెల్లించే వారిలో ముందు వరుసలో బీసీ సామాజిక వర్గమే ముందుం టుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర పోరాటంలో కూడా బీసీల కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇన్ని త్యాగాలు చేసిన బీసీలకు సంబం ధించి రోహిణి కమిషన్ నివేదిక నరేంద్ర మోడీ టేబుల్ మీద 13 ఏళ్లుగా తుప్పు పట్టే స్థాయికి చేరిం దని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు రావడానికి ఒక రకంగా బిజెపి పార్టీలో ఉన్న బీసీలు కూడా ద్రోహం చేస్తున్నారని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తెలం గాణ బిజెపి పార్టీ బీసీ ఎంపీలు రాజీనామా చేయాలని, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు మేకల వీరన్న యాదవ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వద్దేపల్లి వెంకటరమణ, నాయకులు బూర వెంకన్న గౌడ్, ఎండి హసన్, గాజుల భగవాన్ నేత, గట్టు రాములు, కౌన్సిలర్లు గోపగోని శోభన్ గౌడ్, కేశవేణి రమేష్, పూదరి వరప్రసాద్, బొలిశెట్టి రాజు, నాయకులు చెన్నబోయిన విద్యాసాగర్ కూరగాయల సమ్మ య్య, ఇల్లందుల లక్ష్మణ్, పూదరి శ్రీనివాస్, కొండ సత్యనారాయణ పచ్చిమట్ల ప్రకాష్, దుబాల శ్రీనివాస్ , డిష్ కొమురయ్య, పూదరి శ్రీధర్ పాల్గొన్నారు.



# ఫోటో మార్ఫర్ అరెస్ట్

**14 రోజుల రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పు**

**వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవు**

**హుస్నాబాద్ సీఐ శ్రీను**

**వాస్తవం : హుస్నాబాద్ :**



విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగి ఫోటోలు సేకరించి మార్ఫింగ్ చేస్తున్నాడని విద్యుత్ శాఖ డిఈ కృష్ణ య్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై లక్ష్మారెడ్డి కేసు నమోదు చేయగా విచా రణ జరిపిన అనంతరం సీఐ శ్రీను హుస్నాబాద్ మెజిస్ట్రేట్ ముందు నిందితున్ని హాజరుపరి చారు. ఈ వివరాలను హుస్నాబాద్ సీఐ వెల్లడించారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లి కుదుర్ల గ్రామా నికి చెందిన శ్రీ బద్రి మహేష్(39) హుస్నాబాద్ విద్యుత్ కార్యాలయంలో పనిచేసే తోటి ఉద్యోగులు, బంధువుల వాట్సప్ స్టేటస్ ఫోటోలు, సోషల్ మీడియాలో వచ్చే ఫోటోలు సేకరించి ఫోటో ఎడిటర్ సాఫ్ట్ వేర్ ద్వారా అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నాడని విచారణలో తేలడంతో హుస్నాబాద్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా న్యాయమూర్తి నిందితు డికి 14 రోజుల రిమాండ్ విధించగా నిందితున్ని సిద్దిపేట జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడు తూ... సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ఇతరుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షలు
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

## బెతనియ ప్రార్థన మందిరంలో
# ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

**మాతృమూర్తులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**

**వాస్తవం : మద్దూరు**

ఆదివారం మాతృ దినోత్సవం సంద ర్భంగా మద్దూరు మండలంలోని లద్నూరు బెతనియ ప్రార్థన మందిరం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించా రు.సంఘ కాపరి డేవిడ్ రాజ్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ వేడుకలో మంది రానికి హాజరైన మాతృమూ ర్తులందరి తో కలిసి కేక్ కట్ చేపించారు. మాతృ త్వం యొక్క గొప్పతనాన్ని, త్యాగాన్ని కొనియాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశా రు. అమ్మ లేనిదే మనం లేము. కుటుం



బానికి, సమాజానికి అమ్మే పునాది.ప్రతి ఒక్కరూ తల్లిదం డ్రులను గౌరవించాలి, ప్రేమించాలి అని సంఘ కాపరి సందే శమిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాతృమిత్రుల దరికీ శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వాదాలు అందించారు. మాతృమూర్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జీ.సుధాకర్,సెక్రెటరీ ఎం ఆశిష్, కోశాధికారి జీ. ప్రకాష్,యూత్ అధ్యక్షుడు జీ.జేరాజ్ గౌరవ అధ్యక్షులు ఎం. శాంసన్,జీ.సామేల్,పేతురు ఇస్సాక్, ప్రసాద్,దానేల్ మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సభకు చేర్యాల బీజేపీ శ్రేణులు

**వాస్తవం : మద్దూరు**

హైదరాబాద్‌లో ఆదివారం జరిగే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు చేర్యాల మున్సిపాలిటీ పట్టణ కేంద్రం నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.ఆదివారం ఉదయం ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు.



# పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో ఎడ్యుకేషన్ హబ్‌గా కొడిమ్యాల మండలం

**సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి**

**వాస్తవం : కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ పథకం క్రింద రాష్ట్రంలో నూతనంగా 100 స్కూల్స్ ని ఏర్పాటు చెయ్యాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకొన్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అధ్యక్షతన వార్డు సభ్యులు,గ్రామ పెద్దలతో, విద్యావంతులతో కలిసి స్థానిక గ్రామ పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కొడిమ్యాల మండలం కేంద్రం పబ్లిక్ స్కూల్ కి అనుగుణంగా ఉంటుందని దానిద్వారా మండలం ఒక విద్యా హబ్ గా మారే అవకాశం ఉందని పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ద్వారా పేద, మధ్యతరగతి ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కలిసి తప్పని సరిగా మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ఆవశ్యకత వివరించి వారి ఆధ్వర్యంలో కొడిమ్యాలలో ఏర్పాటు చేసేలా విజ్ఞప్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ పబ్లిక్ స్కూల్ ఏర్పాటులో గ్రామ పెద్దల, యువకుల సహకారం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ,వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, గ్రామస్థులు బోగరవి, కొండ నాగ రాజు,అంకం జనార్ధన్, కైలాసాని సత్యనారాయణ,నసిరోద్దీన్, గుర్రం ప్రవీణ్, పిడుగు అనిల్, చొక్కాల నాగార్జున్,పోచమల్లు, ఉద్యోగస్థులు కొట్టాల తిరుపతి రెడ్డి,మల్లారపు రాజయ్య, నాంపల్లి మల్లేశం, సత్యనందం పాల్గొన్నారు.

# మోడీ సభకు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు



**కొడిమ్యాల : వాస్తవం**

జగిత్యాల జిల్లా కొడిమ్యాలమండల బిజెపి శ్రేణులు హైదరాబాద్ లో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకి మండల బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు బండ రసింహారెడ్డి మండల నాయకులు మానుపాటి శేఖర్ హరీష్ ,శోభన్ ,తిరుపతి గౌడ్ బాబు ,అంజి ,అనిల్ ,నరేష్, గంగ వర్ధన్ రెడ్డి మహేష్, మల్లేశం ,తిరుపతిరావు, సత్తిరెడ్డి, గౌతమ్ రెడ్డి, శ్రీను, ప్రేమ్ తదితరులు తరలి వెళ్లారు.

# మోదీ సభకు తరలి వెళ్లిన బీజేపీ నాయకులు



**వాస్తవం : ధర్మారం :**

ధర్మారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు చలో హైదరాబాద్ నరేంద్ర మోడీ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభకు తరలి వెళ్ళినారు, మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాలు గెలుచుకున్న విషయం తెలిసిందే, రాబోయే రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి ఇదే గెలుపని బిజెపి నాయకులు సంతోషంతో మోడీ మీటింగ్ జరిగే సభకు తరలి వెళ్ళినారు, ఈ కార్యక్రమంలో ధర్మారం భారతీయ జనతా పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, తీగుళ్ల సతీష్ రెడ్డి, దేవి రాజలింగు, దేవి కొమరేష్, హరే లక్ష్మణ్, సామంతుల కిరణ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి

**టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదని టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ వెల్లడించారు. సిరిసిల్లలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ ప్రసాద్ గౌడ్, నారాయణలు మాట్లాడుతూ మెమో 57 అమలుపై రాష్ట్ర ప్రభుత్వ చర్య అనైతికమని, ముఖ్యమంత్రి హామీ మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జాతీయ పెన్షన్ పథకం అమలు తిరిగి ముందు విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఆ తదుపరి నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని ఎంచుకునే అవకాశం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం మెమో 57 ద్వారా జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. కానీ అందుకు భిన్నంగా హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇటీవల జేఏసీతో జరిపిన చర్చలు ఉపముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కూడా 15 రోజుల్లో నిర్వహించే జీన్స్ టాప్ కౌన్సిల్ సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చి, అదే రోజు సుప్రీంకోర్టులో కేసు వేయడం అనైతికమని పేర్కొన్నారు.2003లో నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ ఇన్ సర్వీస్ టీచర్ల కోర్టు కేసుల కారణంగా నియామకాల్లో జాప్యం జరిగి 2004 సెప్టెంబర్ తర్వాత నియామకమైన 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు తప్పకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కార్మికుల సంక్షేమానికి**

# సంపూర్ణ మద్దతు

**సీతారాం ధూళిపాళ**



**వాస్తవం : రాజేంద్రనగర్**

భవన నిర్మాణ కార్మికులు చేపట్టనున్న న్యాయ సమ్మతమైన బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ తెలిపారు. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు కే. కృష్ణ, ఎన్. అశోక్, బట్ట శ్రీనివాస్, రాములు తదితరులు గోరుకంటి విట్టల్ ఆధ్వర్యంలో మణికొండ పార్టీ కార్యాలయంలో సీతారాం ధూళిపాళ, గుట్ట మీది నరేందర్లను కలిసి తాము తలపెట్టిన బందుకు మద్దతు కోరారు. బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ... గండిపేట మండల పరిధిలో పనిచేస్తున్న సుమారు పదిహేను వేల మంది సెంట్రింగ్, సెట్టరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెచ్ఎండిఏ పరిధి నిర్మాణ పనులలో 70 శాతం మంది స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.

# ప్రధాని మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

**రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్**

**వాస్తవం : మనోహరాబాద్:**



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలంలోని 17 గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాలుగు బస్సుల్లో పెద్ద సంఖ్యలో మోదీ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాని అయిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకూ శంకుస్థాపన చేసేందుకు వస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసు కుపోతుందన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి సర్కార్ ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.

# హనుమాన్ జయంతికి ఏర్పాట్లు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ నగేశ్వర స్వామి ఆలయం, హనుమాన్ ఆలయాల్లో ఈ నెల12 న జరగనున్న హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయాల శుద్ధి కార్యక్రమాలు, రంగులు వేయడం, రంగురంగుల పూలతో ప్రత్యేక అలంకరణలు నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతి ఏర్పాట్లపై భీమేశ్వర సదన్ కాన్ఫరెన్స్ హాల్లో ఆలయ ఉద్యోగులతో దేవస్థానం ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి అధ్యక్షతన ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా క్యూ లైన్లలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లడ్డు కౌంటర్లు, త్రాగునీటి సౌకర్యం, ప్రత్యేక డ్యూటీలు, అన్నదానంలో భోజనాలు, ఉచిత పులిహోర పంపిణీ, నీడ టెంట్లు, గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాల్లో పారిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఆన్లైన్ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు . హనుమాన్ జయంతి సందర్భంగా చిన్న జయంతి, పెద్ద జయంతికి కొండగట్టు వెళ్లే ముందు అనేక మంది భక్తులు వేములవాడకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో ఏ పండుగ జరిగినా భక్తులు వేములవాడకు వచ్చి మొక్కులు చెల్లించుకుని ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. వచ్చే భక్తులతో మర్యాదగా మాట్లాడి, వారికి ఎదురయ్యే ఇబ్బందులను తెలుసుకుని అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆలయ డీఈఓ, ఈఈ, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి విరాళాలు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ కోసం భక్తులు ఉదారంగా విరాళాలు అందజేస్తున్నారు. హైదరాబాద్ కవాడిగూడకు చెందిన గోరింకల సుగుణ ఆదివారం రూ. 1,00,011 విరాళంగా ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవికి అందజేశారు. అలాగే కరీంనగర్ ముకరంపుర కు చెందిన శ్రీరాముల సత్తమ్మ రూ. 1,01,116 విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ అధికారులు తెలిపారు.

# మోడీ సభకు తరలిన రాజేంద్రనగర్ కాషాయ దళం



**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గ కాషాయ దళం బయలుదేరింది. ఆదివారం మైలార్దేవ్పల్లి కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు మోడీ వస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పెరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న భారీ బహిరంగ సభకు బైక్ ర్యాలీతో బయలుదేరామన్నారు. అంతే కాకుండా 25 బస్సులలో సుమారు 2000 మంది జన సమీకరణతో, వంద కార్లలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సభకు హాజరు కానున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా ప్రభుత్వ విప్



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణ పరిధిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. వేములవాడ రూరల్ మండలంలో పర్యటన ముగించుకుని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ చౌరస్తా వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. వేములవాడ పట్టణం భగవంతరావు నగర్‌కు చెందిన ఊరడి భూమయ్య తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వెళ్తున్న ఆది శ్రీనివాస్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆలస్యం చేయకుండా తన స్వంత వాహనంలోనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు.

# మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు ఘన సన్మానం



**వాస్తవం : శంకరపట్నం :**

బీసీ జేఏసీ హుజురాబాద్ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులుగా నియమితులైన గొట్టే జమదగ్ని, ఆలేటి సుశీల, ఎండీ అలీమ్, ఫరీదా బేగం, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా ఎంపిక కావడం పట్ల బీసీ జేఏసీ తరఫున హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూ, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై స్పందించాలని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ప్రజా ప్రతినిధులకు దీటుగా ప్రజల పక్షాన నిలబడి, పేద ప్రజలకు అండగా ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి హుజురాబాద్ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఎంసీ డైరెక్టర్ బండారి సదానందం, జేఏసీ నాయకులు సాగర్, మండల వీరస్వామి, దొంత హరికిషన్, దాసరి మల్లేశం, బత్తుల మనోజ్, బుచ్చిరాజం, తాళ్లపల్లి అమరేందర్, సురేష్ బాబు, పంజాల వెంకటేశ్వర్లు, దిల్ టైలర్ శ్రీనివాస్, కొలిపాక క్రాంతి, జూపాక నరసింహాచారి, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

## పుస్తకాల నర్సింగ్ రావు



**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ లోని సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల కార్యదర్శి కన్యగారి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని 18 శాఖల కార్యదర్శులు, ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నర్సింగ్ రావు మాట్లాడుతూ... మండలంలోని 18 శాఖల కార్యదర్శులు, ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ ఇచ్చినటువంటి పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. అంతేకాకుండా స్థానిక సమస్యలపై నిరంతర పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ నాయకులకు చెప్పారు. పార్టీ శాఖ సమావేశాలు మూడు నెలలకు ఒకసారి జరగాలని సూచించారు. మండలంలో సంపూర్ణంగా ప్రజా సంఘాల నిర్మాణం జరగాలని అన్నారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మండల మహాసభలను త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైనటువంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు జి. సత్యం, జె. సదానంద గౌడ్, సయ్యద్ కాజా, పాండు, సాబేరు, హుస్సేన్, పుష్ప, శాంతమ్మ, సరూప, వాణి, కృష్ణ కాజా, ప్రతాపరెడ్డి, నవీన్ కుమార్, చారి, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ సభకు కదిలిన కాషాయ దళం

**వాస్తవం:శంకరపట్నం:**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు శంకరపట్నం మండలం నుంచి భారతీయ జనతా పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సభకు తరలివెళ్లిన వారిలో సర్పంచులు ఎన్నెం మల్లేష్, కొయ్యడ కుమార్ యాదవ్, కొయ్యడ రజితతో పాటు నాయకులు జంగ జైపాల్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, ఎల్కపెల్లి సంపత్, సుదగోని శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, బొజ్జ సాయిప్రకాశ్, కనకం కుమార్, రేమిడి రాజిరెడ్డి, పడాల వెంకటలక్ష్మి, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

### మా తాత తండ్రుల నుండి సాగు చేసే

# భూములపై అసత్య ఆరోపణలు తగవు

**వాస్తవం :మాడుగుల**



మండల పరిధిలోని ఇర్విన్ గ్రామ పంచాయితీలో పెద్ద రెవెన్యూ గ్రామం అయిన ఇర్విన్ గ్రామంలో రియల్ ఎస్టేట్ మాఫియాకు ఆగడాలకు రోజు రోజుకు మితిమీరుతున్నాయి ఇర్విన్ గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్లు 1198, 1199,1200,1201,1202,1205,1206,1207, 1208,1209, 1210, 1236,1237, 1238 1239 సర్వే నెంబర్ల పై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో కొందరు రియల్ ఎస్టేట్ మాఫియాకు చెందిన వారు రైతులను టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.గత 20, 30 సంవత్సరాల నుండి మా తాతలు సాగు చేసిన భూమి మా తండ్రులు చేశారు. మా తండ్రుల నుంచి మాకు వారసత్వంగా వస్తున్న భూములను కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా అసత్య ఆరోపణలు చేస్తూ మా భూములపై కన్నేసి చెరువు కబ్జా చేశామని సోషల్ మీడియాలో అంగు ఆర్భాటాలు చేస్తూ మమ్ములను భ్రాంతలకు గురిచేస్తున్నారు అని రైతులు వంద లాదిమంది విలేకరుల సమావేశంలో తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మా భూములపై మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేయడం వారికి తగదని వారు హెచ్చరించారు.ఈ భూములు వందల సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నాం. ఈ భూములపై కొందరు వ్యక్తులు గతంలో చెరువు నిర్మాణంలో కోల్పోయారు. మరల అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని లేనిపోని ఆ బండాలు సృష్టించి మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రైతులు వారిని హెచ్చరించారు.మా భూములు గతంలో చెరువు నిర్మాణంలో కోల్పోలేదు మాకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు కాబట్టి మా భూములు మా పేరు మీద పట్టాలు ఉన్నాయని వారు చెప్పారు.మా భూములపై అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరంగా చిక్కులు ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలత జంగయ్య యాదవ్, గుండె రామస్వామి, గుండె ఎల్లయ్య, కదారి శ్రీశైలం, రాజమోని లక్ష్మయ్య, కదారి లచ్చయ్య, రాజమోని కృష్ణయ్య, రాజమోని వెంకటయ్య,గుండె మొగులమ్మ, గుండె ఇందిరమ్మ, గుండె మొత్తమ్మ, గుండె కమల ఉన్నారు.

### కొత్త జల్లి మిషన్ వచ్చినా

# ప్రయోజనం శూన్యం

**వాస్తవం : మద్దూరు**



మద్దూరు మండల వ్యవసాయ మార్కెట్ యార్డు, కొనుగోలు కేంద్రాల్లో జల్లి మిషన్ల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.గత సీజన్లోనూ జల్లి మిషన్లు సరిపోక,ఉన్నవి మొరాయించి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు.ఈ సీజన్ అధికారులు కొత్త తూర్పారబట్టే మిషన్ తెచ్చినా ఉపయోగం లేకుండా పోయింది.ప్రస్తుతం కేంద్రంలో రెండు పాత జల్లి మిషన్లతో పాటు కొత్త తూర్పారబట్టే మిషన్ అందుబాటులో ఉన్నా ప్రయోజనం లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు.కొత్త మిషన్ సాంకేతిక లోపాలతో తరచూ మొరాయిస్తోంది. పాత మిషన్ల పనితీరు కూడా అంతమాత్రంగానే ఉంది.ఒక ట్రాక్టర్ ధాన్యం జల్లి పట్టడానికి 2-3 గంటలు పడుతోంది.ఎండకు, వానకు ఇక్కడే పడిగాపులు కాయాలి. కొత్త మిషన్ తెచ్చారు కానీ అది సరిగా నడవడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్న మిషన్లకు మరమ్మతులు చేయించాలని, ఆపరేటర్లను నియమించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### డివిజన్ స్థాయిలో

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితోపాటు డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్ డిఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# మోడీ సభకు తరలిన జూబ్లీహిల్స్ బీజేపీ శ్రేణులు

**వాస్తవం : జూబ్లీహిల్స్**



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కృష్ణానగర్ డివిజన్ , శ్రీకృష్ణ నగర్ పోచమ్మ గుడినుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ (పేరేడ్ గ్రౌండ్స్) కు బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లిన నాయకుల్లో జనరల్ సెక్రటరీ డి .ప్రేమ్ కుమార్ తో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులుబరిగేల జ్ఞానేశ్వర్, ,పులి రామ్మోహన్, బడుగు సతీష్, వీరితోపాటు గణేష్, సందీప్, శ్రీనివాస్, నాగార్జున, వెంకట్రావు, కామేష్, రాధా, రాణి బాయ్,కరుణ శ్రీ, కృష్ణవేణి, భ్రమరాంబిక, తదితరులు ఉన్నారు.

# 13 బంతుల్లోనే ఉర్విల్ పటేల్ హాఫ్ సెంచరీ

**లఖ్‌నవూపై సీఎస్కే ఘన విజయం**

ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ స్టేడియం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 204 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కే. మరో 4 బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యువ ప్లేయర్ ఉర్విల్ పటేల్(65; 23 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసి.. ఫాస్టెస్ట్ ఫిఫ్టీ జాబితాలో యశస్వి జైస్వాల్ రికార్డును సమం చేశాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (42) రాణించాడు. సంజు శాంసన్(28), కార్తిక్ శర్మ(20), బ్రెవిస్(10) విఫలమయ్యారు. శివం దూబె(15), ప్రశాంత్ వీర్(18) నాటౌట్‌గా నిలిచారు. లఖ్‌నవూ బౌలర్లలో దిగ్వేశ్ సింగ్ 2, షాబాజ్ అహ్మద్ 2, ఆవేశ్ ఖాన్ 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. ఎల్ఎస్‌జీ ఓపెనర్ జోస్ ఇంగ్లిస్ (85; 33 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఆఖరిలో షాబాజ్ అహ్మద్( 43; 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. మిచెల్ మార్ష్(10), నికోలస్ పూరన్(1), రిషబ్ పంత్(15), మార్క్‌రమ్(6), అక్షత్ రఘువంశీ(18), హిమ్మత్ సింగ్(17), షమి(0) వెనువెంటనే పెవిలియన్ చేరాడు. సీఎస్కే బౌలర్లలో జెమీ ఓవర్టన్ 3 వికెట్లతో చెలరేగాడు. అన్షుల్ కాంబోజ్ 2, నూర్ అహ్మద్ 1 వికెట్ పడగొట్టారు.



**ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ స్టేడియం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజ యం సాధించింది. 204 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కే. మరో 4 బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.**

---

# అధికారంలోకి వస్తాం

## ప్రధాని నరేంద్ర మోదీ

- ●తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు
- ●కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అవినీతే
- ●అబద్ధాలతోనే పాలన
- ●హామీలతో ఆకాశానికి ఎత్తి తర్వాత మోసం
- ●కాంగ్రెస్ మావోయిస్టు పార్టీగా మారింది
- ●మావోయిస్టుల హింసతో తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది
- ●దేశమంతా మావోయిస్టులు అంతమైనా తెలంగాణలో ఇంకా ఉన్నారు
- ●కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు
- ●తెలంగాణలో మావోయిస్టులను అంతం చేయాలంటే బీజేపీ పాలన రావాలి
- ●తెలంగాణకు వేల కోట్ల నిధులు ఇస్తున్నాం

**హైదరాబాద్, మే 10:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పార్టీ తొలిసారి అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామనే నమ్మకం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సుపరిపాలనతోనే దేశ ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారు. అబ్ కీ బార్ తెలంగాణ మే బీజేపీ సర్కార్. అసోంలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అవినీతే. బెంగాల్ ప్రజలు టీఎంసీ, లెఫ్ట్ పార్టీలను తిరస్కరించారు. మమత నియంతృత్వాన్ని బెంగాల్ ప్రజలు ఎదిరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విస్తరిస్తోంది. కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు కాదు.. విశ్వాస రాజకీయాలను ప్రజలు నమ్ముతున్నారు. పదేళ్ల క్రితం బెంగాల్‌లో ముగ్గురు ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇప్పుడు 200 మందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారు'..'ఒకప్పుడు బీజేపీకి రెండే ఎంపీ సీట్లు ఉండేవి. అందులో ఒకరు తెలంగాణ వ్యక్తి. తెలంగాణకు వేల కోట్ల నిధులు ఇస్తున్నాం. జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ కారిడారన్ ఏర్పాటు చేస్తున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు. హైదరాబాద్‌ను అన్ని రకాలుగా కేంద్రం అభివృద్ధి చేస్తోంది' అని అన్నారు.మోదీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా.. అబద్ధాలతోనే పాలన సాగిస్తోంది. హామీలతో ఆకాశానికి ఎత్తి తర్వాత మోసం చేస్తారు. కాంగ్రెస్ మావోయిస్టు పార్టీగా మారింది. ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌గా మారింది. మావోయిస్టుల హింసతో తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది. దేశమంతా మావోయిస్టులు అంతమైనా తెలంగాణలో ఇంకా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. తెలంగాణలో మావోయిస్టులను అంతం చేయాలంటే బీజేపీ పాలన రావాలి'..'ప్రపంచం ఎన్నో సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంటోంది. పశ్చిమాసియా, ఉక్రెయిన్ యుద్ధాలతో సప్లయ్ చైన్ దెబ్బతింది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయి. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోంది. ధరలను పెంచడం లేదు, ప్రజలపై భారం వేయడం లేదు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలకు నా వినతి. పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించండి. విదేశీ మాదకద్రవ్యాన్ని మనం కాపాడుకోవాలి. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలి. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలి. ప్రజా రవాణాను వినియోగించాలి. మధ్యతరగతి ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలి. మధ్యతరగతి ప్రజలు విదేశీ ప్రయాణాలు మానుకోవాలి' అని అన్నారు.



**పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పార్టీ తొలిసారి అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామనే నమ్మకం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.**

# బెంగళూరు ఉత్కంఠ విజయం

## ముగిసిన ముంబై కథ

**రాయ్‌పూర్:** భారీ స్కోర్ల మ్యాచ్‌లతో విసిగిపోయిన ఐపీఎల్ అభిమానులకు ఆదివారం ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య రాయ్‌పూర్‌లో జరిగిన లో స్కోరింగ్ ఉత్రూతలూగించింది. ఆఖరి బంతి వరకూ నరాలు తెగే ఉత్కంఠ నడుమ సాగిన పోరులో ఆర్సీబీ.. 2 వికెట్ల తేడాతో ముంబైని ఓడించి రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపు బాట పట్టింది. స్వల్ప ఛేదనలో కృనాల్ పాండ్యా (46 బంతుల్లో 73, 4 ఫోర్లు, 5 సిక్సులు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడటంతో లక్ష్యాన్ని బెంగళూరు సరిగ్గా 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి సాధించింది. మొదట భువనేశ్వర్ కుమార్ (4/23) బెంబేలెత్తించినా తిలక్ వర్మ (42 బంతుల్లో 57, 3 ఫోర్లు, 2 సిక్సులు), నమన్ ధీర్ (32 బంతుల్లో 47, 5 ఫోర్లు, 2 సిక్సులు ) రాణించడంతో ముంబై 20 ఓవర్లలో 166/7 స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోగా ముంబై.. ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది. భువీ విజృంభణతో మూడు ఓవర్లు ముగిసేసరికే 3 కీలక వికెట్లు కోల్పోయిన ముంబైని తిలక్, నమన్ ఆదుకున్నారు. తన మొదటి ఓవర్లోనే రికెల్టన్ (2)ను ఔట్ చేసిన భువనేశ్వర్.. మరుసటి ఓవర్లో రోహిత్ (22), సూర్యకుమార్‌నూ పెవిలియన్‌కు పంపి ముంబైకి షాకిచ్చాడు. ఈ క్రమంలో తిలక్, నమన్ జోడీ 10 ఓవర్ల పాటు క్రీజులో నిలిచి ముంబైకి గౌరవప్రదమైన స్కోరును అందించింది. నెమ్మదిగా ఆడిన ఈ ద్వయం.. నాలుగో వికెట్‌కు 82 రన్స్ జోడించింది. రసిఖ్.. నమన్‌ను బౌల్డ్ చేయడంతో ముంబై కథ మళ్లీ మొదటికొచ్చింది. తిలక్, జాక్స్ (10) క్రీజులో ఉన్నా భారీ షాట్లు ఆడలేకపోయారు. స్వల్ప ఛేదనే అయినప్పటికీ బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆర్సీబీ సైతం బెంబేలెత్తింది. దీపక్ చాహర్ వరుస ఓవర్లలో కోహ్లీని డకౌట్ చేయడంతో పాటు పడిక్కల్ (12)ను వెనక్కి పంపగా కార్బిన్ బాష్.. రజత్ పాటీదార్ (8)ను ఔట్ చేయడంతో ఆర్సీబీ కష్టాల్లో పడింది. బెతెల్, కృనాల్ క్రీజులో ఉన్నా 12 ఓవర్లకు ఆ జట్టు స్కోరు 94/3 మాత్రమే. ఆ మరుసటి ఓవర్లోనే బాష్.. బెతెల్ పనిపట్టి ఆ జట్టుపై ఒత్తిడితెచ్చే యత్నం చేశాడు. కానీ ఆ తర్వాతి ఓవర్లో కృనాల్, జితేశ్ 16 రన్స్ రాబట్టి గేర్ మార్చారు. కృనాల్ అర్ధశతకం పూర్తయ్యాక బాష్ 16వ ఓవర్లో జితేశ్, డేవిడ్‌ను డగౌట్‌కు చేర్చి మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చేశాడు. చివరి 18 బంతుల్లో ఆ జట్టు విజయానికి 30 రన్స్ కావాల్సిన దశలో ఘజన్‌ఫర్ బౌలింగ్‌లో కవర్స్ వద్ద నమన్, తిలక్ సమన్వయ లోపంతో క్యాచ్ జారవిడిచారు. ఇదే అదునుగా కృనాల్.. రెండు సిక్సులు బాదినా ఆఖరి బంతికి తిలక్‌కే క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 19వ ఓవర్లో బుమ్రా 3 పరుగులే ఇవ్వగా బవ.. షెఫర్డ్‌ను ఔట్ చేసి ముంబైలో ఆశలు రేపినా నాలుగో బంతిని భువీ సిక్స్‌గా మలవగా లాస్ట్‌బాల్‌కు రసిఖ్ (3) రెండు రన్స్ తీసి తన జట్టుకు విజయాన్ని అందించాడు.



# దళిత యువకుడి దారుణ హత్య

- పది రోజుల తర్వాత బయటపడిన ఘటన
- మంథని గాడిదలగండి గుట్టపై కుళ్లిన మృతదేహం
- కాల్ డాటా ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు
- హైదరాబాద్‌లో హత్య చేసి.. ఇక్కడ పడేసి..
- ప్రేమ వ్యవహారమే హత్యకు దారి తీసిందా?

**గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన జూల వంశీ (28) అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. హత్య జరిగిన పది రోజుల తర్వాత బయటపడ్డ ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ కథనం ప్రకారం.. మంథని గాడిదలగండిగుట్ట వద్ద కుళ్లిన మృతదేహం ఉందని ఆదివారం వచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. గత నెల 30న రామగిరి మండలం సింగిరెడ్డిపల్లెకు చెందిన జూల వంశీ కనిపించకుండా పోయినట్లు కుటుంబసభ్యులు గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేయగా, మృతదేహం వంశీదిగా గుర్తించి అతడి సెల్ డాటా ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు. సింగిరెడ్డిపల్లెకు చెందిన ఒక యువతిని వంశీ ప్రేమించగా, కొన్నాళ్ల తర్వాత ఆ అమ్మాయి మరో వ్యక్తిని పెళ్లి చేసుకొని వెళ్లిపోయింది. ఇటీవల గ్రామదేవతల కొలుపు సందర్భంగా గ్రామానికి వచ్చిన యువతితో వంశీ మాటలు కలిపాడు. ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు తరచుగా నడువడంతో ఈ విషయం భర్త కంటపడింది. దీంతో ఆమె భర్త గత నెల 30న వంశీని హైదరాబాద్‌కు పిలిపించి, పథకం ప్రకారం హత్య చేసి మంథని సమీపంలోని గాడిదలగండి గుట్ట వద్దకు తీసుకువచ్చి పడేశారు. ఈ విషయాన్ని నిందితులైన భార్యాభర్తలు ఒప్పుకొన్నారు. ఘటనా స్థలంలో మృతుడి కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని ఏసీపీ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



# ఉరివేసుకుని నవదంపతుల ఆత్మహత్య

**పేమ వివాహం చేసుకున్న నెలలోపే మనస్పర్ధలు**

**సిద్దిపేట జిల్లాలో విషాదం**

**కొండపాక, మే.10 :** ప్రేమ పెళ్లి చేసుకున్న నెలలోపే మనస్పర్ధలతో భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా కొండపాకలో ఆదివారం జరిగింది. కొండపాక ఎస్సై శ్రీనివాస్ వివరాల ప్రకారం.. కొండపాకకు చెందిన దండ్ల అంజలి (21), కొ మురవెల్లికి చెందిన దేశెట్టి వినయ్ (23) ప్రేమించుకుని ఏప్రిల్ 9న పెద్దల సమక్షంలో పెండ్లి చేసుకుని కొమురవెల్లిలో నివాసం ఉంటున్నారు. మూడు రోజుల క్రితం కడుపునొప్పి వస్తున్నదని అంజలి భర్తకు తెలుపగా, ఆమెను కొండపాకలో దింపిన వినయ్ హైదరాబాద్‌కు బయలుదేరాడు. మధ్యలో అంజలికి వినయ్ ఫోన్ చేయగా కాల్ బిజీగా వచ్చింది. దీంతో ఎవరితో మాట్లాడుతున్నావంటూ అంజలిని తిట్టాడు. తీవ్ర మనస్తాపానికిగురై, ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయం తెలుసుకున్న వినయ్ హైదరాబాద్ నుంచి తిరిగి వస్తూ మార్గమధ్యలో కొడకండ్ల వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.



# ఇంటర్ యథాతథం

**- పాఠశాల విద్యలో విలీనానికి బ్రేక్**

**- కళాశాలల యాజమాన్యాల హర్షం**

**హైదరాబాద్ :** ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ కళాశాలలు యథాతథంగా కొనసాగనున్నాయి. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేసే ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈమేరకు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించాలని స్పష్టం చేయడంతో విలీనంపై నెలకొన్న సస్పెన్షన్‌కు తెరపడింది. ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయంపై ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లతోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ విద్యావిధానంలో పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్‌కు బదులుగా +2 కొనసాగిస్తుండడంతో 2026-27 విద్యాసంవత్సరంలోనే పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్‌ను విలీనం చేస్తారని చెబుతూ వచ్చారు. ప్రతి యేడాది మాదిరిగానే ఈయేడూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్లకు షెడ్యూల్ జారీ చేశారు. ప్రభుత్వం విలీనం చేయాలని నిర్ణయించిందనే కారణంగా మరుసటి రోజు ఆ ఉత్తర్వులను రద్దు చేశారు. దీంతో ఇంటర్మీడియట్ బోర్డు రద్దు అవుతుందని తెలియడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించి ఈ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ప్రతి సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తికాక ముందు నుండే ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ కల్పిస్తామని ప్రకటిస్తుంటాయి. ఈ యేడు ఇంటర్ విద్యను విలీనం చేస్తామనడంతో ప్రవేశాలను నిలిపివేశారు. కొంత మంది కళాశాలల యాజమాన్యాలు రిజిస్ట్రేషన్ చేసుకోగా చాలా మంది అధికారికంగా ఇంకా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టలేదు. సాధారణంగా మే 8 నుంచి మే 31వ తేదీ వరకు అధికారికంగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 1 నుంచి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసి తరగతులను ప్రారంభిస్తారు. ఈసారి విలీనం కారణంగా అడ్మిషన్ల ప్రక్రియ నిలిచి పోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులే కాకుండా కళాశాలల నిర్వాహకులు ఎటూ తేల్చుకోలేక పోయారు.

# ప్రతీ అక్షరం అమ్మబడును

తమకు కావాల్సిన అభిప్రాయం లేదా వార్తలు మూకుమ్మడిగా అనేక మీడియాల్లో ఒకే రకంగా వస్తుంటాయి.జనాల మొదళ్లలోకి ఆ రోజంతా అదే అంశాన్ని ఎక్కిస్తుంటాయి.ఏ టీవీ చూసినా..ఏ పత్రిక చూసినా అదే స్క్రిప్ట్..అదే హెడ్డింగులు..అవే అభిప్రాయాలు.

జర్నలిజం ముసుగేసుకుని ఓ పార్టీ కోసమో ఓ నేతకోసమో పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండాల్సిన మీడియాలు పార్టీలకు, నేతలకు కావలిగా ఉండటం సహించరాని విషయం. ఇప్పటికైనా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది.



## భజనకో రేటు..బురద జల్లడానికి మరో రేటు

- మా కలం ..మా ఇష్టం..ఎన్ని వంకర్లయినా తిప్పుతం
- ప్రధాని వచ్చినా..పోక్సో నమోదయిన అనవసరం
- వార్తల్లోకి అభిప్రాయాలను చొప్పించడం ప్రత్యేకం

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని చేరవేయడమే జర్నలిజం ప్రధాన విధి. ఈ సందర్భంలో పాత్రికేయులు అనేక రకాలుగా సమాచారాన్ని చేరవేస్తుంటారు. వార్తలు, కథనాలు, వ్యాఖ్యానాలు, సంపాదకీయాలు ఇలా అనేక పద్ధతుల్లో సమాచారాన్ని వివిధ కోణాల్లో ప్రజలకు, ప్రభుత్వాలకు చేరవేస్తుంటారు. అయితే వార్త వేరు, వ్యాఖ్యానం వేరు. ఈ రెండింటిని కలపలేం. వార్త అంటే న్యూస్. వార్తలో విలేకరుల సొంత అభిప్రాయాలకు తావు ఉండదు. ఉన్నది ఉన్నట్లుగా ..జరిగింది జరిగినట్లుగా నివేదించడమే చేయాలి. ఉదాహరణకు.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదయిందన్న విషయం నూటికి నూరుశాతం నిజం. ఈ ఘటనను పాత్రికేయులు ఉన్నది ఉన్నట్లుగా నివేదించాలే తప్ప.. ఇతర అంశానికి తావు ఇవ్వరాదు. ఉన్నది ఉన్నట్లుగా అక్షరీకరించాలి. దీన్నే వార్త (న్యూస్) అంటారు. ఈ న్యూస్ ఏ మీడియాలోనైనా ఈ సమాచారంతోనే ఉంటుంది. మీడియాలను బట్టి వార్తలో తేడా ఉండదు. అయితే 'ఈ కేసు వెనక కుట్ర కోణం ఉన్నదని..బండి సంజయ్ కుమారుడిని కావాలనే ఈ కేసులో ఇరికించారని , ఈ కుట్ర వెనక ఫలానా నేత హస్తం ఉందని' ఓ మీడియాలో వార్త వచ్చిందనుకుందాం. అది ఆ మీడియాకున్న అనుమానం కావొచ్చు లేదా పరిశోధించి ఏదైనా ఆధారాలతో వారు అలా రాసి ఉండొచ్చు..లేదా వారు ఏదైనా సంచలనం కోసం ఆ సమారాన్ని ప్రచురించొవచ్చు..లేదా ఆ మీడియా బండి సంజయ్ మీద బురద జల్లడానికి దురుద్దేశంతో ఆ సమాచారాన్ని ప్రచురితం చేసి ఉండొచ్చు. ఇదంతా ఆ పత్రిక లేదా మీడియా సొంత వ్యవహారం. ఇది వార్త కాదు..కేవలం అభిప్రాయం మాత్రమే. ఇందులో నిజానిజాల సంగతి అటుంచితే ఉన్నది ఉన్నట్లుగా నివేదించిన విషయాన్ని వార్త (న్యూస్) అంటున్నాం. సొంతంగా పరిశోధించో లేక మరే కారణాలతో కొత్త కోణాన్ని ప్రచురించింది అభిప్రాయం అంటున్నాం. వార్త అనేది నూటికి నూరుశాతం నిజం. అభిప్రాయం ఆ మీడియాది మాత్రమే. ఈ అభిప్రాయం అనేది నూటికి నూరుశాతం నిజం కావొచ్చు...కాకపోవచ్చు. కాలక్రమంలో విచారణలో నిజానిజాల సంగతి తేలుతుంది. అంటే వార్త నూటికి నూరుశాతం నిజం అయితే అభిప్రాయం నూటికి నూరుశాతం నిజం కావాల్సిన పనిలేదన్న మాట. ఈ తేడాని పాత్రికేయులు గమనించాలి. అయితే ఈ తేడా తెలియకుండా నేడు పత్రికల్లో లెక్కలేనన్ని వార్తలు ప్రచురితం అవుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి విషయంలోనే మీడియాలు అనుసరించిన వార్తలను చూస్తే ఏది వార్తనో? ఏది అభిప్రాయమో తెలియక జనాలు గందరగోళంలో పడ్డారు.అసలు జరిగిన విషయాన్ని జరిగినట్లుగా నివేదించకుండా మీడియాల స్వంత అభిప్రాయాలు ఎందుకనే ప్రశ్న సర్వత్రా ఉంది.ఈ ప్రశ్నకు సమాధానాలు దొరక్క యావత్ మీడియా విశ్వసనీయతే పూర్తిగా దెబ్బతింటోంది.ఇందుకు ప్రధాన కారణం ఒక్కటే ..నేడు ఉన్న మెజార్టీ మీడియాలు ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ జనం కోసం పనిచేయడానికి కాదనేది అక్షర సత్యం.జనం కోసం కాకుండా ఎవరి కోసం పనిచేస్తున్నాయని ప్రశ్నిస్తే..అవి కేవలం తమ కోసమో లేక తమకు ఉపయోగపడుతున్న నేతలో లేక వ్యాపారుల కోసమో పనిచేస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే నేడు తెలుగు రాష్ట్రాల్లో అనేక రకాల మీడియాలున్నాయి.కొన్ని మీడియాలు తమ ప్రసారాలు లేదా అక్షరాలను నిస్సిగ్గుగా అమ్ముకునేవి.గతంలో మీడియాలు తమ స్పేస్‌లు ప్రకటనల రూపంలో అమ్ముకునేవి.కానీ నేడు వ్యాపార ప్రకటనల స్పేస్‌లే కాదు మొత్తం అక్షరాలను అమ్ముకుంటున్నాయి.నీ విషయం బయట ప్రపంచానికి తెలియాలంటే ఒక రేటు..తెలియకూడదంటే మరో రేటు..రేటును బట్టి అక్షరాల తీవ్రత ఉంటుంది.ఇక అసలు అక్షరాలే కాదు.. మొత్తం మీడియాలనే నేతలకో, వ్యాపారులకే గంపగుత్తగా అమ్ముకున్న మీడియాలు మరోరకం.ఇప్పుడున్న కార్పోరేట్ మీడియాల్లో మెజార్టీ మీడియాలు ఈ రకం కోవలోకి వస్తాయి. అంటే సదరు నేత లేదా వ్యాపారి కోసం సంస్థ మాస్టర్ లోగో నుంచి చివరి పేజీ చివరి అక్షరం వరకూ పూర్తిస్థాయిలో సదరు నేత లేదా వ్యాపారి ప్రయోజనం కోసమే అక్షరాల రూపకల్పన ఉంటుంది. ఇక ఒక అంశాన్ని ఒక పార్టీ లేదా ఒక వ్యవస్థ ఎలా చెబితే అలా ప్రసారం చేయడం లేదా అక్షరీకరించడం కోసం అమ్ముడుపోయే మీడియాలు మరో రకం.తమకు కావాల్సిన అభిప్రాయం లేదా వార్తలు మూకుమ్మడిగా అనేక మీడియాల్లో ఒకే రకంగా వస్తుంటాయి. జనాల మొదళ్లలోకి ఆ రోజంతా అదే అంశాన్ని ఎక్కిస్తుంటాయి.ఏ టీవీ చూసినా..ఏ పత్రిక చూసినా అదే స్క్రిప్ట్..అదే హెడ్డింగులు..అవే అభిప్రాయాలు.ఉదాహరణకు..తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి విషయంలో హనీ ట్రాప్ జరిగిందంటూ అనేక మీడియాల్లో ఒకేరీతిన వార్త ప్రసారం అయింది.బ్రేకింగ్..బ్రేకింగ్ అంటూ ఒకే వార్త..ఒకే రీతిన లెక్కలేనన్ని మీడియాల్లో ప్రసారం కావడం చూస్తుంటాం.ఇలా కావడానికి కారణం ఎవరో తమ అవసరం కోసం ఆయా మీడియాల్లో సమయాన్ని కొనుకున్నారన్న మాట.ఇలాంటి మీడియాలకు వ్యక్తులు,నేతలతో సంబంధం లేదు..ఎవరు తమ సమయాన్ని కొనుక్కుని ఆ సమయానికి రేటు కట్టిస్తారో ఆ రేటును బట్టి వీరి ఆ మీడియాలో గొంతులు చించుకోవడాలు,పెద్దగా అరవడాలు.. బూతుల దండకాలు చదవడాలు..చెప్పులు చూపెట్టడాలు ఉంటాయి.ఇక మరో రకం మీడియాలు ఇప్పుడు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.ఒక పెద్ద టీవీ ఏర్పాటు చేసుకుని మార్నింగ్ న్యూస్ అంటూ వివిధ మీడియాల్లో వచ్చిన వార్తలను చదువుతూ పెద్ద పెద్దగా గోల చేస్తుంటారు.ఇలాంటి మీడియాలకు వివిధ రాజకీయ పార్టీలు స్పాన్సర్ చేస్తుంటాయి.ఇప్పుడు ప్రతీ రాజకీయ పార్టీ లెక్కలేనన్ని స్పాన్సర్డ్ మీడియాలను నడుపుతూ ప్రజల మెదళ్లలోకి తమ అభిప్రాయాలను చొప్పిస్తున్నాయి.నేరుగా తమ పార్టీ ముద్ర పడిన మీడియాలను ప్రజలు పట్టించుకోరు కావున..ఇలా జర్నలిజం ముసుగేసుకుని తమ అభిప్రాయాలను జనంలోకి చొప్పించడానికి ఇలాంటి మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి.ఇలా నేడు మెజార్టీ మీడియాలు ప్రకటనల కోసం తమ ఖాళీలు లేదా సమయాలను అమ్ముకోకుండా గంపగుత్తగా సంస్థ లోగో నుంచి చివరి అక్షరం లేదా సమయం వరకూ అమ్ముకుంటున్న దౌర్భాగ్యం నేడు ఉంది.అభిప్రాయాల వెనక దురుద్దేశాలు ఉండొచ్చు.. ఏర్పర్చుకునే అభిప్రాయం ఒక్కో మనిషికి ఒక్కోరకం ఉంటుంది కానీ వార్తలోని సారం అనేది ఏ మీడియాలోనైనా ఒకేలా ఉంటుంది. అయితే పత్రికలు తమ మొదటి ప్రాధాన్యతగా వార్తను అందించే ప్రాథమిక సూత్రాన్ని వీడి తమ అభిప్రాయాలను భిన్నవర్గాలకు ప్రాధాన్యత అంశంగా నివేదించాలని నేటి మీడియాలు చూస్తున్నాయి. దీనికి కారణం నేటి మీడియాల్లో రాజకీయ పార్టీలు, కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం పెరిగి ప్రజా అజెండాను పక్కకు తోసేసి పాత్రికేయాన్ని కొనసాగించడమే ఈ పరిస్థితికి కారణం. సిఎం సభకు జనం రాకపోయినా ఆ పార్టీ అనుకూల మీడియాకు సభ మహా సక్సెస్‌గా ఉంటుంది. సిఎం సభకు లక్షలాది మంది హాజరయినా ఆయన ప్రత్యర్థుల ఆధ్వర్యంలో నడిచే మీడియాలకు సిఎం సభ తుస్ లాగా ఉంటుంది. సభ జరగడానికి చాలా సమయం ముందే కుర్చీలు ఖాళీగానే ఉంటాయి. అలాంటి ఖాళీ కుర్చీల ఫొటోలు తీసుకుని ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయని బ్యానర్ అంశంగా ప్రాధాన్యత ప్రత్యర్థి మీడియాలు చేస్తుంటాయి. అందుకే పాత్రికేయులు వార్తకు, వ్యాఖ్యానానికి(అభిప్రాయం) ఉన్న తేడా స్పష్టంగా అర్థం చేసుకోవాలి. లక్షలాది ప్రజలకు సమచారాన్ని చేరవేయడం కోసం వార్తకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. అనంతరం ఘటన తీరుతెన్నులు తెలుసుకోవాలనుకునే పాఠకుల కోసం అభిప్రాయాలు లేదా వ్యాఖ్యలను అక్షరీకరించాలి.అయితే వార్త అయినా వ్యాఖ్య అయినా విశ్వసనీయతకు అద్దంపట్టేలా ఉండాలి. విశ్వసనీయత లేని వార్తలను ప్రజలు ఎలా తిప్పికొడతారో.. విశ్వసనీయత,నిజాలు లేని వ్యాఖ్యలను కూడా అదేవిధంగా పాఠకులు తిప్పికొడతారు. ఈ ప్రాథమిక సూత్రాలను మరచిన మీడియాలకు పాఠక లోకంలో స్థానమే ఉండదు.బహుషా ఇప్పుడు తెలుగు మీడియాలో ఇదే పరిస్థితి ఉంది. ఏ మీడియాని జనం నమ్మడం లేదు. ప్రధాని రాష్ట్రానికి వస్తే ఒక మీడియాలో వార్తనే కనపడలేదు.అదేవిధంగా కేంద్ర మంత్రి కుమారుడిపైన పోక్సో కేసు నమోదయితే చాలా ప్రధాన మీడియాల్లో వార్తనే కన్పించలేదు.మొక్కజొన్నలు కొనగోళ్లు లేక పోలీసుల కాళ్లు పట్టుకుని రైతులు ప్రాథేయపడితే ఆ వార్తకు ప్రాధాన్యతే ఉండదు.ఇలా ఏ వార్తకు ప్రాధాన్యత ఉండాలో? ఏ వార్తకు ప్రాధాన్యత ఉండకూడదో అనేది గత మీడియాలకు ముఖ్యంగా ఉండేది..కానీ నేటి మీడియాలకు ఆ అవసరమే లేదు.దేనికి ప్రాధాన్యత అనేది కేవలం రేటుని బట్టి ఉంటుందనేది చెప్పడానికి సిగ్గుగా ఉంది.సమాజం కోసం ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్బుల్లో పత్రికా సమావేశాలు నిర్వహించాలంటే ఒక రేటు..ఆ పత్రికా సమావేశాన్ని మీడియాలో రావాలంటే మరో రేటు..ఒకరి మీద బురద జల్లాంటే ఒక రేటు..ఆకాశానికెత్తాలంటే మరో రేటు..కాదేది అమ్మకానికి అనర్హం అన్నట్లు...ప్రతీ అక్షరం అమ్మబడును అనే ధోరణిలో నేటి మీడియా గమనం ఉండటం ఆందోళన రేకెత్తిస్తోంది..బీసీని సీఎం చేస్తా..బీసీలకు రాజ్యాధికారం రావాలంటూ సమావేశాలు..సభలు నిర్వహించి తీరా ఇప్పుడు నేనే సీఎం.. అంటూ బహిరంగ ప్రకటనలు చేస్తున్న నేతని ప్రశ్నిచాల్సిన మీడియాలు అదే నేతకు బ్రహ్మరథం పట్టడం వెనక ఉన్నది కేవలం అక్షరాల ఖరీదు మాత్రమే.

**తెలుగు రాష్ట్రాల్లో** మీడియా అనుసరిస్తున్న ధోరణి, వ్యవహరిస్తున్న తీరు మొత్తం జర్నలిజాన్నే చావు దెబ్బతీస్తోంది. మీడియా విశ్వసనీయత నానాటికి దిగజారుతోంది.దీనికి అనేక కారణాలున్నాయి. ఇప్పుడున్నది ప్రజా పాత్రికేయం కాదు.. అంతా పార్టీల పాత్రికేయమనేది అందరూ అంగీకరిస్తున్న సత్యం.ఇప్పుడు మీడియా అనుసరిస్తున్న మార్గం... నడుస్తున్న తోవ అత్యంత ప్రమాదకరమైనది. ప్రతి పార్టీకి ఒక మీడియా ఉన్నది. కొన్ని మీడియాలు పార్టీల ఆధ్వర్యంలో నేరుగా నడుస్తుండగా మరికొన్ని నిష్పక్షపాత ముసుగేసుకుని ఆయా పార్టీలకు ఊడిగం చేస్తున్నాయి. ఎంపిలు, ఎంఎల్‌ఎలు, పార్టీల ముఖ్యనేతలు, పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే మెజార్టీ మీడియా ఉన్నది. ఇలాంటి మీడియాల్లో ప్రజల కోసం సమాచారం కేవలం నూటికి 20 శాతం ఉండి..తమ పార్టీల ఊడిగం వార్తలు..ప్రత్యర్థులపై విషం కక్కే వండివార్చిన కథనాలు నూటికి 80 శాతం ఉంటున్నాయంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న తొంభైతొమ్మిది శాతం మీడియాలన్నీ పార్టీ మీడియాలే అంటే అతిశయోక్తి లేదు. ఇన్నాళ్లు ఓ వర్గం మీడియా నేరుగా తమతమ పార్టీల వార్తలకు ప్రాధాన్యత ఇచ్చేది.మరో రకం మీడియా నిష్పక్షపాత ముసుగు వేసుకుని తమకు నచ్చిన పార్టీలకు, నేతలకు పరోక్ష సహకారం అందిస్తూ కథనాలను వండివారుస్తు వచ్చాయి. ఇప్పుడు ఇక లాభం లేదనుకుని పరోక్ష పరిధిదాటి నేరుగా పార్టీ కార్యకర్తల స్థాయికి చేరి తమకు నచ్చిన నేతలకు భజన చేస్తూ తమకు నచ్చని నేతలు, పార్టీలపై 365 రోజులు విషయం కక్కుతున్నాయి. అంటే దీనర్థం ఇప్పుడు నిష్పక్షపాత ముసుగు లేదన్న మాట. అన్ని మీడియాలు పార్టీ మీడియాలేనన్నమాట. ఇలాంటి పరిస్థితులో ఆయా మీడియాల్లో వస్తున్న కథనాలు, వార్తల విషయంలో విశ్వసనీయత ఎక్కడుంటుంది? ప్రజావార్తలు ఎక్కడుంటాయి. ఇలాంటి మీడియాలతో మొత్తం జర్నలిజం ఉనికే ప్రమాదంలో పడిపోయింది. దీనికి ఇప్పుడున్న అన్ని అగ్రశ్రేణి మీడియాలే బాధ్యత వహించాలి. నైతికతను గాలికొదిలి బరితెగించి కట్టుబాట్లను దాటి వ్యవహరిస్తున్నాయి. దీంతో సహజంగానే మీడియా అంటే అక్షరాలను అమ్మకోవడం అనే భావన ప్రజల్లో ఏర్పడింది.జర్నలిజం ముసుగేసుకుని ఓ పార్టీ కోసమో ఓ నేతకోసమో పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండాల్సిన మీడియాలు పార్టీలకు, నేతలకు కావలిగా ఉండటం సహించరాని విషయం.ఇప్పటికైనా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది. ఆ మీడియా ఈ మీడియా అనే తేడా లేదు..జర్నలిజానికి మచ్చ తెస్తున్న అన్ని మీడియాలకు ఈ విషయం వర్తిస్తుంది.




..........................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**

..........................